క్లుప్తంగా

దోమ తెరల పంపిణీ



దోమ తెరలు పంపిణీ చేస్తున్న సత్యనారాయణ, చంద్రపాల్

జి.మాడుగుల: పోలీసుశాఖ, సీఆర్‌పీఎఫ్ నిర్వహిస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలు వినియోగించుకోవాలని సీఐ సత్యనారాయణ, సీఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ చంద్రపాల్ తెలిపారు. మండలంలో నుర్మతి అవుట్‌పోస్టు వద్ద శనివారం పోలీసు శాఖ, సీఆర్‌పీఎఫ్–198 బీఎన్ 'సి' ఆధ్వర్యంలో గాదిగుంటలో దోమ తెరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్యం రక్షణ కోసం దోమ తెరలను ఉచితంగా అందిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

నవధాన్యాల కిట్ల తయారీపై మహిళలకు శిక్షణ



నవధాన్యాల కిట్ల తయారీ శిక్షణలో పాల్గొన్న మహిళలు

జి.మాడుగుల: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా మండలంలోని మధురమామిడి గ్రామంలో శనివారం నవధాన్యాల కిట్ల తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈ కిట్లలో 12రకాల ధాన్యాలు 11కిలోల చొప్పున ఉంటాయి. మహిళా సంఘాల ద్వారా కిట్ల తయారీపై ఈ శిక్షణ ఇచ్చారు.అనంతరం ఈ కిట్లను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల యూనిట్ ఇన్‌చార్జి ఐ.మహేశ్వరి, జిల్లా మార్కెటింగ్ ఇన్‌చార్జి ఎస్.రామలింగం, మార్కెటింగ్ మాస్టర్ ట్రైనర్ జె.వెంకటరావు పాల్గొన్నారు.

12న మండల సమావేశం

వై.రామవరం: మండలపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 12న నిర్వహించనున్నట్టు వై.రామవరం ఎంపీడీవో బి.శ్రీనివాసులు తెలిపారు. ఎంపీపీ కడబాల ఆనందరావు అధ్యక్షతన నిర్వహించే ఈసమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వశాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

హాట్ కేకుల్లా పుచ్చకాయలు



పుచ్చకాయలను విక్రయిస్తున్న వ్యాపారులు

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో శనివారం జరిగిన వారపు సంతలో పుచ్చకాయలకు మంచి గిరాకీ ఏర్పడింది. కొన్ని రోజులుగా ఎండ తీవ్రత అధికంగా ఉండడం, వేసవి తాపంతో వారపు సంతకు వచ్చిన వారంతా పుచ్చకాయల కొనుగోలు చేసేందుకు ఎగబడ్డారు.సైజును బట్టి ఒక్కో పుచ్చకాయను రూ.40 నుంచి రూ.80 ధరతో వ్యాపారులు అమ్మకాలు జరిపారు. ఒడిశా రాష్ట్రం నందపూరు,లంతాపుట్టు ప్రాంతాల నుంచి ఒడిశా వ్యాపారులు పుచ్చకాయలను వ్యాన్‌తో తీసుకొచ్చి విక్రయించారు.

ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

మాకవరపాలెం: పింఛను నగదు చోరీ ఘటనకు సంబంధించి ఇద్దరు కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని ఎంపీడీవో అరుణశ్రీ తెలిపారు. శెట్టిపాలెం సచివాలయ పరిధిలో పింఛన్లు పంపిణీ చేసేందుకు తీసుకెళుతున్న రూ.16.15 లక్షలు ఈ నెల 3న గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకుపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శెట్టిపాలెం సచివాలయ కార్యదర్శి రాజారావు, వెల్ఫేర్ అసిస్టెంట్‌గా వ్యవహరిస్తున్న జడ్.గంగవరం కార్యదర్శి నవ్యశ్రీలకు శాఖాపరంగా షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. మరోవైపు నవ్యశ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

కృష్ణదేవిపేట ఎస్ఐగా ఉపేంద్ర

గొలుగొండ: కృష్ణదేవిపేట ఎస్ఐగా ఉపేంద్ర శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సూర్యనారాయణ బోదవరం బదిలీ అయ్యారు. అచ్యుతాపురంలో పనిచేస్తున్న ఎస్ఐ ఉపేంద్రను ఇక్కడకు ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటూ పారదర్శకంగా సేవలందిస్తానని ఎస్ఐ తెలిపారు.

ఊరూవాడా సందడిగా..



జి.మాడుగుల: బూసుపల్లిలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహిస్తున్న వెంకటలక్ష్మి



చింతపల్లి : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా పథకాలు వివరిస్తున్న మోహన్‌రావు



చింతూరు మండలం గూడూరులో కరపత్రాన్ని అందజేస్తున్న ఎంపీపీ, పార్టీ నాయకులు

జగనన్నే మాభవిష్యత్తు, మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఊరూవాడా సందడిగా జరుగుతోంది. పార్టీ గృహసారథుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఈకార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

- జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఉత్సాహంగా పార్టీ శ్రేణులు
- ఇంటింటా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

జి.మాడుగుల: మండలంలోని జి.మాడుగుల సచివాలయం పరిధిలో బూసుపల్లి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శనివారం వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి,ఎంపీటీసీ ఎం.విజయకుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎస్.మత్స్యకొండం నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉవ్వాసింగి పంచాయతీలోసరియలబంద, తియ్యగుండం గ్రామాల్లో ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, వైఎస్సార్‌సీపీ నాయకుడు కె.సత్యనారాయణ,సింగర్బ పంచాయతీలో చేపల్లి, ఊబలగరువు, నిమ్మవీధి, బూరుగువీధి, జి.నిట్టాపుట్టు గ్రామాల్లో సర్పంచ్ ఎం. కొండమ్మ, ఎంపీటీసీ లక్ష్మమ్మలు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ మా నమ్మకం నువ్వే జగన్ స్టికర్లను అంటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం.వెంకటగంగరాజు, మాజీ సర్పంచ్ గబ్బాడి పండుదొర, వైఎస్సార్‌సీపీ నాయకులు చిట్టిబాబు, గంగరాజు, సూర్యప్రకాష్, రామకృష్ణ, సూరిబాబు,రమణ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు,వలంటీర్లు,గృహసారథులుపాల్గొన్నారు.

చింతూరు: మండలంలోని గూడూరులో ఎంపీపీ సవలం అమల ఆధ్వర్యంలో శనివారం 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతో పాటు ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు సున్నం గౌరమ్మ, సర్పంచ్ మడివి బొజ్జి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, సచివాలయ కన్వీనర్ కోట్ల కృష్ణ, తెల్లం భీమయ్య, సోడె రామయ్య, సోమమ్మ పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: ప్రజా సంక్షేమమే సీఎం జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని ఎంపీటీసీ మోహన్‌రావు తెలిపారు. మండలంలో గొందిపాకలు పంచాయతీ గొడుగుమామిడిలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు,వలంటీర్లు, కన్వీనర్లు పాల్గొన్నారు.

దేవీపట్నం: ఇందుకూరు పంచాయతీ ఎం.రావిలంక గ్రామంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. గత ప్రభుత్వానికి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య గల వ్యత్యాసాన్ని తెలిపారు. ఎంపీపీ కుంజం మురళీ, సత్యనారాయ ణ, బాబ్జీ, మురళీ, కృష్ణబాబు, లక్ష్మణ్ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని గడుఓకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామంలో శనివారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమపథకాలను వివరించారు. వారి అనుమతితో ఇంటి తలుపులపై స్టిక్కర్లు అంటించారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరి నుంచి మంచి స్పందన వస్తోందని సర్పంచ్ సవిరెల చంద్రుడు తెలిపారు. మండ ల సచివాలయాల కన్వీనర్ల ఇన్‌చార్జ్ కొంగర మురళీకృష్ణ, నాయకులు కామేష్,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని కొండిబ పంచాయతీ లింబగుడ, ముప్పవలస గ్రామాల్లో శనివారం ఎంపీపీ శెట్టి నీలవేణి ఆధ్వర్యంలోని జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, కన్వీనర్ భీమల పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండలంలోని కితలంగి, గుంటసీమ,సాగర,కండ్రుం, పంచాయతీల్లో మండల కన్వీనర్ గణపతి, ఎంపీటీసీ శోభ దేవి,వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత ప్రభుత్వానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శెట్టి గోపాల్,సీనియర్ నాయకుడు బాక సింహాచలం,ఎంపీటీసీ శోభ దేవి,సర్పంచ్‌లు గుమ్మ నాగేశ్వరరావు,సుబ్బారావు,కన్వీనర్లు రఘు,రాంబాబు, అర్జున్,లీలారాణి,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని మారుమూల గిన్నెలకోట,జామిగుడ పంచాయతీల్లో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని గ్రామ సచివాలయం కన్వీనర్లు నిర్వహించారు. గిన్నెలకోట పంచాయతీ చింతగరువు,లండూలు,గిన్నెలకోట,తమలం తదితర గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు సాగేని శ్రీను, సచివాలయం కన్వీనర్లు కిముడు చిట్టిబాబు, కరిదేశి బొంజుబాబు,బుటారి ప్రసాద్ పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే అందరికీ సంక్షేమ పథకాలు అందడంతో పాటు, గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతోందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్ అన్నారు. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులతో కలిసి ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికించి,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు,అభివృద్ధి పనులపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడుస్తోందని, అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందుతున్నాయని చెప్పారు. వైఎస్సార్‌సీపీ మండల నేతలు తిరుపతిరావు, సన్యాసిరావు, పులిరాజు, సురేష్,నాగేశ్వరరావు,శివశంకర్ తదితరుల పాల్గొన్నారు.

పాడేరు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతోందని పాడేరు ఎంపీపీ సొనారి రత్నకుమారి అన్నారు. మండలంలోని వంతాడపల్లి గ్రామ సచివాలయం పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి గత ప్రభుత్వ పాలన, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో మధ్య వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వంతాడపల్లి సర్పంచ్ రవణమ్మ, వైఎస్సార్‌సీపీ ఎస్టీ విభాగం జోనల్ ఇన్‌చార్జి కిముడు శ్రీనివాస విశ్వ ప్రసాద్ నాయుడు, మాజీ ఎంపీపీ ఎస్వీ రమణమూర్తి, గ్రామ సచివాలయ కన్వీనర్లు ఎస్. దుర్గాలక్ష్మి, ఎం. ప్రసాద్, ఎస్. కృష్ణ, గృహ సారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దేవీపట్నం ఎం.రావిలంకలో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో పాల్గొన్న శ్రేణులు



పెదబయలు : గిన్నెలకోటలో ఇంటింటా అవగాహన కల్పిస్తున్న కన్వీనర్లు

రంపచోడవరం: జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని రంపచోడవరంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జల్లేపల్లి రామన్నదొర,మండల సచివాలయ కన్వీనర్ పండా రామకృష్ణ, నాయకులు కాపారపు రూతు, దండగి సింహాద్రి,వీఎం కన్నబాబు,వార్డ్ మెంబర్ కళావతి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: చింతపల్లి ఏఎంసీ చైర్మన్ జె.రాజులమ్మ శనివారం నల్లగొండ,కొప్పుకొండలో జగనన్నే మా భవిష్యత్, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి విపక్షాలు చేస్తున్న కుట్రలను వివరించారు. నల్లగొండ సర్పంచ్ రాజకుమారి,కొండగోకిరి పంచాయతీ గుజ్జుమానుపాకలలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసలినాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ రేగటి మహేష్,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్‌పురం: పేదప్రజల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ లక్ష్యమని రేఖపల్లి ఎంపీటీసీ సభ్యురాలు బందం విజయలక్ష్మి అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు, మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని రేఖపల్లి పంచాయతీ పరిధి అన్నవరంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, సచివాలయ కన్వీనర్లు మామిడి బాలాజీ,చీమల కాంతారావు, మడకం కన్నారావు,మాజీ సర్పంచ్ మడకం జోగమ్మ, మాచర్ల వెంగలరావు తదితరులు పాల్గొన్నారు. చినమట్టపల్లి పంచాయతీ చింతరేగుబల్లి,గుండుగుడెం గ్రామాల్లోను నిర్వహించిన కార్యక్రమాల్లో సర్పంచ్ పిట్టా రామరావు, నాయకులు ముత్యాల మురళి,కోటమ జయరాజ్ గూటా ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని కిర్రాబు పంచాయతీ లోతట్టు గ్రామం బొడ్లగొందిలో శనివారం జగనన్నే మాభవిష్యత్, మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమాన్ని ఎంపీపీ గోము వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.తలుపులపై స్టిక్కర్లు అతికించి, పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



రాజవొమ్మంగి : దోనెలపాలెంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు



అనంతగిరి : స్టికర్లు అంటిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, శెట్టి గంగాధరస్వామి



దుంబ్రిగుడ : కితలంగి పంచాయతీ ఇసుకలు గ్రామంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



దుంబ్రిగుడ : సాగరలో స్టికర్ అంటిస్తున్న స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి,లీలారాణి



కొయ్యూరు: సంక్షేమ పథకాల బ్రోచర్‌ను మహిళలకు ఇస్తున్న రాజులమ్మ, సర్పంచ్ తదితరులు



జీకే వీధి: సంకాడ పంచాయతీలో కార్యక్రమంలో పాల్గొన్న పార్టీనాయకులు



రాజవొమ్మంగి: బొడ్లగొందిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ గోము వెంకటలక్ష్మి తదితరులు



ముంచంగిపుట్టు: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న మల్లికార్జున్



వంతాడపల్లిలో ప్రజలకు వివరిస్తున్న ఎంపీపీ సొనారి రత్నకుమారి, శ్రీనివాస విశ్వ ప్రసాద్ నాయుడు



రంపచోడవరంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వీఆర్‌పురం: అన్నవరంలో సంక్షేమ పథకాలు వివరిస్తున్న నాయకులు

సందడిగా ఇటుకల పండగ

ముంచంగిపుట్టు: మండలంలోని పలు గ్రామాల్లో ఇటుకల పండగ సందడి నెలకొంది. గిరిజనులు సంస్కృతి,సంప్రదాయాల ప్రకారం శంకుదేవునికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మగవారంతా వేట కోసం కొండలు, అడవుల బాట పట్టగా,మహిళలంతా రోడ్లకు అడ్డంగా కర్రలు,తాడులు కట్టి తాచేరు(చందా) వసూలు చేస్తున్నారు. శనివారం ఏనుగురాయి,వనభసింగి,చోటముక్కిపుట్టు, కొండపడ,లుంగాపుట్టు,కిలగాడ,కొత్తూరు,పాలిపుట్టు, పనసపుట్టు గ్రామాల్లో ప్రధాన రహదారుల్లో తాచేరు వసూలు సందడి కనిపించింది. డబ్బులు ఇచ్చిన వారిని విడిచి పెడుతూ ఇవ్వని వారిపై నీళ్లు పోస్తూ ఇటుకల పండగను గిరిజనులు ఎంతో సంబరంగా జరుపుకొంటున్నారు.

దుంబ్రిగుడ: మండలంలో ఇటుకల పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం కితలంగి పంచాయతీ పూలుగుడలో గిరిజన మహిళలు థింసా నృత్యాలు చేశారు. ఎంపీపీ బాక ఈశ్వరి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శెట్టి గోపాల్, ఎంపీటీసీ దేవి,రఘు,అర్జున్,సర్పంచ్‌లు సుబ్బారావు, నాగేశ్వరరావు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పూలుగుడ గ్రామంలో థింసా నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు

చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలు



పౌష్టికాహారం అమలుతీరుపై చిన్నారులను అడిగి తెలుసుకుంటున్న ఎంపీటీసీ విజయలక్ష్మి

కె.కోటపాడు: గర్భిణులు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్య సిబ్బంది ఇచ్చే ఆరోగ్య జాగ్రత్తలను పాటించాలని చౌడువాడ పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ డి.ఎస్.ఎన్.రాజు, హెచ్.వి సన్యాసమ్మ తెలిపారు. రొంగలినాయుడుపాలెంలో గర్భిణులకు, బాలింతలకు శనివారం ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. ఆకుకూరలు, పప్పు దినుసులతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత సమస్యను అధిగమించవచ్చునని సూచించారు. అనంతరం 0–5 ఏళ్లలోపు 19 మంది చిన్నారులకు వ్యాధినిరోధక టీకాలతోపాటు ఎనిమిది మంది గర్భిణులకు ధనుర్వాతం నివారణ టీకాలు వేశారు. ఎంఎల్‌హెచ్‌పి సంతోష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాడుగుల: స్థానిక అంగన్‌వాడీ కేంద్రం –2లో వైఎస్సార్ పౌష్టికాహార కిట్లను ఎంపీటీసీ సభ్యురాలు పాలిమేర విజయలక్ష్మి శనివారం పంపిణీ చేశారు. ఇందులో చెక్కీలు, ఖర్జూరం, రాగిపిండి, బెల్లం, గోధుమ పిండి లాంటి బలమైన పౌష్టికాహారం ఉంటుందన్నారు. అనంతరం కేంద్రంలో అందిస్తున్న గుడ్లు, పాలు, అన్నం, ఎలా అందుతున్నాయని చిన్నారులను అడిగి తెలుసుకున్నారు.

ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన రేపు

దేవీపట్నం: రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సోమవారం మండలంలో పర్యటించనున్నారు. ఉదయం పది గంటలకు ఇందుకూరుపేట హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించే మూడో విడత వైఎస్సార్ ఆసరా సంబరాల్లో పాల్గొంటారని ఎంపీపీ కుంజం మురళీ తెలిపారు.

గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా ధనార్జన్



ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కార్యవర్గ సభ్యులు

నర్సీపట్నం: గిరిజన ఉద్యోగుల సంఘం నర్సీపట్నం శాఖ అధ్యక్షుడిగా ధనార్జన్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం స్థానిక ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శులుగా జె.సింహాచలం, ఎస్.ధర్మరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా జానకాని కృష్ణయ్య, కూడా లక్ష్మణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా వంతుల బాబు, ఎస్.కోటిబాబు, కోశాధికారి ఎస్.భరత్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్లుగా కె.నాగమణి, ఎస్.శ్రావణ్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా అచ్చియ్యమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఉత్సాహంగా రన్ ఫర్ జీసస్



పాడేరులో రన్ ఫర్ జీసస్ ర్యాలీని నిర్వహిస్తున్న క్రైస్తవులు



అరకులోయలో రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్న పాస్టర్ సంజీవ్‌కుమార్

సాక్షి,పాడేరు: జిల్లాలోని పలు మండలాల్లో రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం ఉత్సాహంగా నిర్వహించారు. పాడేరులో ఎస్ఐ రంజిత్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అరకులోయలో లూథరన్ మిషన్ అరకులోయశాఖ డైరెక్టర్ రెవరెండ్ బి.ఈ.సంజీవ్‌కుమార్ నాయకత్వంలో రన్ ఫర్ జీసస్ నిర్వహించారు. అనంతగిరి, హుకుంపేట, డుంబ్రిగుడలలో ఈ ర్యాలీ జరిగింది. పాత బిస్తాంగూడ గ్రామం నుంచి పిట్టమామిడివలసలోని లూథరన్ దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. రాజవొమ్మంగిలో ఎంఈవో తాతబ్బాయి దొర ఈ రన్‌ను ప్రారంభించారు. వై.రామవరం మండలంలో జిల్లా పాస్టర్స్ ఫెలో షిప్ జాయింట్ సెక్రటరీ విక్టర్ ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో, అడ్డతీగలలో రన్ ఫర్ జీసస్ జిల్లా కోఆర్డినేటర్ పి.ఆరోగ్యరాజ్ నేతృత్వంలో ఈ ర్యాలీ నిర్వహించారు. చింతూరులో మండల కో ఆర్డినేటర్ చదలవాడ కృపాకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని స్థానిక సీఎస్ఐ చర్చి ప్రెస్బిటర్ చైర్మన్ ఏసురత్నం ప్రారంభించారు.మారేడుమిల్లిలో శుక్రవారం మండల యూత్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ఐ చర్చి సంఘ ప్రెస్బిటర్ చైర్మన్ రెవరెండ్ బి.భాస్కర్ రావు ఏసుక్రీస్తు బోధనలు వివరించారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం నేడు

దేవరాపల్లి: అమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం చింతలపూడి పంచాయతీ సమ్మెదలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు సర్పంచ్ దొమ్మంగి బోడెమ్మ, ట్రస్టు చైర్మన్ గొంప వెంకటరావు తెలిపారు. ఇక్కడ ప్రభుత్వ స్కూల్ ఆవరణలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం నిర్వహిస్తామన్నారు. శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రి వైద్య సిబ్బంది రోగులను పరీక్షిస్తారన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న హరిబాబు

మాకవరపాలెం: పి.పి.అగ్రహారంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను తూర్పుకాపు సంఘం మండలాధ్యక్షుడు గొంతిన హరిబాబు శనివారం ప్రారంభించారు. ముందుగా పోటీల్లో పాల్గొనేందుకు హాజరైన జట్లను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ.45 వేలు, రూ.25 వేలు అందజేస్తామని నిర్వాహకుడు శ్రీకాంత్ తెలిపారు.

అంగన్‌వాడీలో ఖాళీల భర్తీకి దరఖాస్తులు

నాతవరం: అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గొలుగొండ ఐసీడీఎస్ ప్రాజక్టు సీడీపీవో కె. శ్రీగౌరి శనివారం తెలిపారు. నాతవరం అంగన్‌వాడీ కేంద్రం–3లో ఆయా పోస్టు (ఎస్సీ), గుమ్మడిగొండ పంచాయతీ శివారుచిక్కుడుపాలెం కేంద్రంలో ఆయా పోస్టు (ఓసీ), లింగంపేట పంచాయతీ శివారు బుచ్చెంపేటలో ఆయా పోస్టు (బీసీ- ఏ) నియామకానికి ఈ నెల 10 నుంచి 17వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులను తమ కార్యాలయానికి పోస్టల్ ద్వారా లేదా నేరుగా అందజేయాలన్నారు. 2022 జూలై 1 నాటికి అభ్యర్థుల వయస్సు 21 ఏళ్ల నిండి 35 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 18 ఏళ్లు నిండి ఉండాలన్నారు. సూపర్‌వైజర్లు ఎ.విజయలక్ష్మి,నాగజ్యోతి, సత్యశ్రీ పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఒక అంగన్‌వాడీ కార్యకర్త, మూడు సహాయకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో సీహెచ్ శ్రీదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తాటిపర్తి పంచాయతీ శివారు గరికబందలో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు (బీసీ–డీ), ఆయా పోస్టు (ఓసీ), గదబూరులో ఆయా పోస్టు (ఓసీ), చీడికాడ మండలం ఖండివరం -2లో ఆయా పోస్టు (ఎస్సీ) అభ్యర్థులకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 10 నుంచి 17వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులను అందజేయాలన్నారు.